


# "తెలుగు భాషా దినోత్సవము"

**తేది : 29-08-2024**

**తెలుగు భాష ప్రాధాన్యత తగ్గిపోతున్న నేటి తరంలో విద్యార్థులకు, తద్వారా సమాజానికి, తెలుగు భాష యొక్క గొప్పదనాన్ని తెలియ చేసే లక్ష్యం తో తెలుగు వ్యావహారిక భాషా పితామహుడు కీ. శే. గిడుగు వేంకట రామమూర్తి పంతులు గారి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని, కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.**




**ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గిడుగు వారి చిత్రపటాన్ని పూలమాలతో సత్కరించారు.**

**ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొవ్వూరు సంస్కృత కళాశాల సంస్కృత లెక్చరర్ వాణి కుమారి గారు డాక్టర్ లోకేష్ గారు విచ్చేశారు.**



ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. K. జ్యోతి గారు మాట్లాడుతూ ఆంధ్ర ,తెలంగాణా మాండలికాల మధ్య వ్యత్యాసాలను తెలియజేసారు. తెలుగు భాషలో ఉన్న గొప్పతనం, తెలుగు భాషా పదజాలంలో ఉన్న భేదాలు తెలిపారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కొవ్వూరు సంస్కృత కళాశాల సంస్కృత లెక్చరర్ వాణి కుమారి గారు మాతృభాష యొక్క ఔన్నత్యాన్ని తెలియజేశారు.




మరొక అతిథి కొవ్వూరు కళాశాల సంస్కృత లెక్చరర్ డాక్టర్ లోకేష్ గారు మాట్లాడుతూ గొడుగు వెంకట రామమూర్తి గారు తెలుగు భాషకు చేసిన సేవలు గురించి విద్యార్థులకు తెలియజేశారు.



ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగినది.

 

 

తెలుగు భాషా దినోత్సవము సందర్భంగా ది. 23-08-2024 న వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది.

ఈ పోటీలలో 20 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులు :

**వ్యాస రచన :**

**అంశము : గిడుగు రామ్మూర్తి గారి జీవితము పరిశీలన**

| | | | |
|---|---|---|---|
| 1. | వి. మోహన దుర్గ | I B.Com | ప్రథమ బహుమతి |
| 2. | పి. దేవి అలేఖ్య | II B.Com | ద్వితీయ బహుమతి |

**వక్తృత్వము :**

**అంశము : నేటి సమాజములో తెలుగు భాష ఆవశ్యకత ప్రయోజనాలు**

[redacted]

| | | |
|---|---|---|
| ఆర్. పండు | II B.A. | ప్రథమ బహుమతి |
| బి. ప్రవల్లిక | II B.Com | ద్వితీయ బహుమతి |
| జి. గంగాధర్ | III B.A. | తృతీయ బహుమతి |

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ E.నాగేశ్వరరావు, మరియు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

************